ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

ఉదయం *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

113511

ఆంధ్రభూమి చందా రేట్లు

	సాధిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	7-50	8-10	8-70
మూడు నెలలకు	22-50	24-30	26-10
అర్ధ సంవత్సరానికి	45-00	48-60	52-20
సంవత్సరానికి	90-00	97-20	104-40

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" 36, సరోజినీదేవి రోడ్, సికిందరాబాద్-3 ఆం.ప్ర.

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాజువల్ 249 సెం.మీ. వరకు సెం.మీ.	1.50 4-40
కంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు	3-30
కంపెనీ టెండర్లు, నోట్సు నోటీసులు	5-50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ.	4-40
ప్యానల్స్, క్యాజువల్	33-00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలకు	27-50

(సర్చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్

సంపుటి : 15 సంచిక 313 * సికిందరాబాద్ 14-8-1975 గురువారం * 6 పేజీలు 25 పైసలు

ఏకపార్టీ ప్రభుత్వాన్ని స్థాపించే యోచన లేదు

ఫెడరల్ రాజ్యాంగవ్యవస్థను మార్చబోమని ప్రధాని ఇందిరాగాంధీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 13 (పి.టి.ఐ) దేశంలో ఏకపార్టీ పరిపాలనను ప్రవేశపెట్టేయోచన కాంగ్రెస్‌పార్టీకి లేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెస్ అధికార వారపత్రిక "సోషలిస్టు ఇండియా"స్వాతంత్ర్యోత్సవ సంచికకోసం ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు.

దేశంలో ఫెడరల్ వ్యవస్థను మార్చబోమని కూడా ఆమె "స్పష్టం చేశారు.

ప్రతిపక్షాల సన్నిందినీ అణచివేశారన్న ఆరోపణనుకూడా ఆమె ఖండించారు.

కాంగ్రెస్‌పార్టీ గత 28 సంవత్సరాల నుండి దేశం సమగ్రతను సంరక్షిస్తూ వస్తున్నదని ఎంతో వైవిధ్యం ఉన్నటువంటి మన దేశంలో ప్రత్యామ్నాయాలుకూడా ఉండాలని మాకు తెలుసునని ఆమె అన్నారు.

ప్రతి పక్షాలు తమిళనాడులోనూ, సుదూర్‌లోనూ, గోవాలోనూ ప్రభుత్వాలను సమీపుతున్నాయనీ ఇటీవల పార్లమెంటు సమావేశంలోకూడా అనేక కాంగ్రెసేతర పార్టీల సభ్యులు పాల్గొన్నారని ప్రధాని చెప్పారు.

అత్యవసర పరిస్థితికి పూర్వపు స్థితి గతులను గురించి ప్రస్తావిస్తూ ప్రజాస్వామ్యం వల్ల కొన్ని హక్కులు అదికారాలు లభిస్తాయి. అయితే వాటితో పాటు కొన్ని బాధ్యతలు, కర్తవ్యాలు కూడా సంక్రమిస్తాయని ప్రధాని అన్నారు.

ప్రతిపక్షాలు రాజ్యాంగ విరుద్ధంగా, విశృంఖలంగా వ్యవహరిస్తూండగా ఒక్క ప్రభుత్వం మాత్రం ప్రజాస్వామిక మార్గాన్ని అనుసరించడం వల్ల ప్రజాస్వామ్యం మనుగడలదని. ఇప్పుడదేజరుగుతున్నదని ఆమె అన్నారు.

సాంఘిక న్యాయ ఆర్థిక విప్లవ సాధన కోసం చట్టాలను అడ్డుగోడలుగా ఉపయోగించడాన్ని సహించేదిలేదని ప్రధాని ఉద్ఘాటించారు.

పశ్చిమ రాజ్యాలలోనూ, పాశ్చాత్య మానసలో తయారైన మనస్తత్వంలో వి కొందరు మేధావులలోనూ హఠాత్తుగా పరిజ్ఞా స్వామ్యం పట్ల అభిమానం పుట్టుకు రావడం బోధ్యంగా ఉందని కూడా ఆమె అన్నారు. విద్దేశ శక్యాన్ని సహించబోమని హెచ్చరిస్తూ పశ్చిమ రాజ్యాల పత్రికలు టెలివిజన్, రేడియో ప్రచార దోరణిని మన పట్ల అరాజ్యాల వైఖరిని అంచనా వేసుకోవలసి ఉంటుందని ఆమె అన్నారు. పశ్చిమ రాజ్యాలలో అతిపీడనమైన స్థాయిలో ప్రచారం సాగుతున్నదని ప్రధాని అన్నారు. ఒక సందర్భంలో బి. బి. సి. టెలివిజన్ సంస్థ అత్యవసర పరిస్థితికి అనుకూలంగాను వ్యతిరేకంగానూ ఉన్న వారితో చర్చా గోష్ఠిని ఏర్పాటుచేసి విద్దేశాలలో ఉంటూ ప్రత్యేక సిఖ్కిస్తాన్ కోసం ప్రచారం చేసే వ్యక్తికి ఆ సమయాన్ని ఇచ్చిందని ప్రధాని తెలిపారు.

చవాన్‌తో జేమ్స్ మంచామ్ చర్చలు

ఢీగోగార్షియా పరిణామాల పట్ల ఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 13

హిందూ మహాసముద్రంలో విదేశ రాజ్యాల యుద్ధ నౌకల ప్రవేశాన్ని నెయిచెల్స్ దీవుల ముఖ్యమంత్రి జేమ్స్ మంచామ్ పూర్తిగా వ్యతిరేకించారు. మూడురోజుల పాటు భారతప ర్యటన నిమిత్తం ఆయన నేడిక్కడికి వచ్చారు. నేను గంటకాలం విదేశాంగమంత్రి శ్రీ చవాన్‌తో చర్చించిన అనంతరం మంచామ్ విలేకరులతో మాట్లాడుతూ అగ్రరాజ్యాల యుద్ధ నౌకలు హిందూ మహాసముద్రంలో ప్రవేశించడం తుదకు తీరస్థ దేశాలు ప్రయోజనాలకు ముప్పు తెస్తుందని అన్నారు.

నేడు రాష్ట్రపతి రేడియో ప్రసంగం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ రేపు రాత్రి 8-15 గంటలకు ఆకాశవాణి నుండి జాతి జనుల నుద్దేశించి ప్రసంగిస్తారు.

రాష్ట్ర పట్టణాభివృద్ధి వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

గుంటూరు, ఆగస్టు 13 (యు.ఎన్.ఐ)

రానున్న ఏడవ సంవత్సరాలలో పట్టణాల పెరుగుదల అవసరాల దృష్టిలో ఉంచుకొని పథకాలు రూపొందించే నిమిత్తం పట్టణాల అభివృద్ధి కార్యక్రమాలను నేపథ్యాయి పరిపాలనకి రాష్ట్రస్థాయిలో పట్టణాభివృద్ధి సంస్థను ప్రభుత్వం త్వరలో ఏర్పాటు చేయనున్నదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు ఇక్కడ తెలిపారు.

ఇందిరా సహకార అపార్టుమెంట్స్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపనచేసిన రాష్ట్రంలోని వివిధ పట్టణాలలో ఏర్పాటుచేసే అపార్టుమెంట్స్ నగరాలలో మోటార్ శకటాల విడిభాగాలను తయారు చేయాలని అందువల్ల ఇతర రాష్ట్రాలనుండి మోటార్ శకటాల విడిభాగాలను దిగుమతి చేసుకొనవలసిన అవసరం తప్పిపోతుందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మెన్ రెడ్డిహెచ్ పట్టాభిరెడ్డి ప్రభుత్వపక్షులు ఎ. కృష్ణస్వామి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. విశాఖపట్టణం, పులంగల్ నెల్లూరులలో ఆటోనగర్ లను ఏర్పాటు చేస్తారని ఆయన తెలిపారు.

కేంద్రమంత్రి కె. రమురామయ్య ఆటోనగర్ నిర్మించి గృహనిర్మాణ పథకాలను తగుమేరకు నిధులను సమకూర్చడంలో ఆటోనగర్ యాజమాన్యానికి తోడ్పడగలమని హామీ ఇచ్చారు.

ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. సి. రాజారావు వివిధ అభివృద్ధి పథకాలకు ముప్పదికోట్ల రూపాయలను యీ కార్పొరేషన్ ఒప్పగిస్తున్నట్టు తెలిపారు.

బంగారుపేటలో కమ్యూనిటీ హాలును కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ రమురామయ్య ప్రారంభోత్సవంచేస్తూ అత్యవసర పరిస్థితి సామాన్య ప్రజలకు పరిపాలనం పంచేదని బలహీన వర్గాల సంక్షేమానికై పట్టణాలలో ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు యీ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం పూరకమతాల పట్టాన్ని ఇచ్చినంగా అమలు పరచగలదని తెలిపారు. బొంగరవాణాదారులు బ్లాక్ మార్కెట్లను అణచివేస్తామని ఆయన అన్నారు.

గగనంలో ప్రసవం

బొంబాయి, ఆగస్టు 13 (యు.ఎన్.ఐ)

అన్న అమ్మోర్లామీదుండి ఇక్కడికి వచ్చిన ఒక ప్రయాణికురాలు విమానం గగనవిహారంలో ఉన్నప్పుడు ఆడ శిశువును ప్రసవించింది.

విమానం టైరోనుండి బయల్దేరిన కొద్దినిమిషాలకే శ్రీమతి ఫెరిసమ్మకు నొప్పులువచ్చాయి. అదేవిమానంలో ప్రయాణం చేస్తున్న ఒక లేడీ డాక్టరు, ఆస్ట్రేలియానుంచి విమానం ఎయిర్ హోస్టెస్ ఈ ముగ్గురు కలిసి ఆమెకు కావ్యుపేరాన కావ్యుతేలికగా సులభంగా జరిగింది.

విమానం కమాండర్ వెంటనే ఈ విషయాన్ని బొంబాయికి తెలియజేశారు సందువల్ల ఎయిరిండియావారు బొంబాయి విమానాశ్రయంలో ఒక లేడీ డాక్టర్‌నేగాక అంబులెన్సు వ్యాన్లను సిద్ధంగా ఉంచారు.

విమానాన్ని నేరుగా బొంబాయికి తీసుకొనివచ్చారు. ఆమెను వెంటనే తీసుకొనివెళ్లి స్థానిక నర్సింగ్‌హోమ్‌కు చేర్చారు. తల్లిపిల్లలు క్షేమంగా ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ ఆదాయం పెరుగుదల

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఆదాయం పన్ను అధికారుల దాడుల వలనంగా కేంద్ర ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరుగుతోంది. గతసంవత్సరం ఆదాయం పన్ను అధికారులు దాడులు జరిపి ఇరవై కోట్ల రూపాయల ఎగవేతను అక్రమాలను స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న దొంగ రవాణాదారుల ఆస్తుల విలువ 60 కోట్ల రూపాయలు ఆదాయం పన్ను అధికారుల దాడులు నాలుగునెలల కాలం పెరిగాయి అత్యవసర పరిస్థితి ప్రకటనానంతరం గత ఆరువారాలలోకోటిన్నరరూపాయల విలువ చేసే దొంగ రవాణాదారుల ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఆదాయపన్ను అధికారులు కూడా సమాన మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.

పర్గిస్ కేసులో తీర్పు వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఇ.సి. పర్గిస్ కేసులో ఢిల్లీహైకోర్టు తీర్పును వాయిదా వేసింది.

ఈ కేసు విచారణ ఆరు రోజుల పాటు సాగింది. వాదోపవాదాలు పూర్తయిన తరువాత హైకోర్టు పరిధాన న్యాయమూర్తి శ్రీ డి.ఎస్. ఆర్. తాతారి న్యాయమూర్తి తీర్పు ఈ విషయం ప్రకటించారు.

చవాన్ తో ఇండియాతో మరింత సన్నిహిత సంబంధాల ఏర్పాటుకు నేపాల్ ఆకాంక్ష

న్యూఢిల్లీ, ఆగస్టు 13

భారత దేశంతో నేపాల్ "పరిణతి చెందిన అర్థవంతమైన ఒడుదుడుకులు లేని సంబంధాలను కోరుకుంటున్నదని నేపాల్ విదేశాంగ మంత్రి కృష్ణరాజ్ అర్యాల్ అన్నారు.

దేశంలో ఐదు రోజుల పాటు పర్యటననిమిత్తం నేడిక్కడకు వచ్చిన అర్యాల్ విమానాశ్రయంలో విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు. ఇప్పటికే నేపాల్ భారత దేశాల మధ్య సత్సంబంధాలున్నాయని వీటిని మరింత మెరుగు పరచుకోవాలని నేపాల్ కోరుకుంటున్నదనీ అర్యాల్ అన్నారు.

భారత విదేశాంగ మంత్రి శ్రీ వై.బి. చవాన్‌తో తాను ఉభయుల ప్రయోజనాలకు అంతర్జాతీయ శ్రేయస్సుకూ సంబంధించిన అంశాలను చర్చించ గలనని అర్యాల్ చెప్పారు. నేపాల్ ప్రభుత్వమూ ప్రజలూ భారత దేశంతో మరింత సన్నిహిత సంబంధాలను కోరుకుంటున్నారని అర్యాల్ అన్నారు.

బోటు ప్రమాదంలో ఎనిమిదిమందిమృతి

కొయంబత్తూరు, ఆగస్టు 13

భవాని సాగర్‌నదిలో బోటు మునిగడం వల్ల ఇద్దరు స్త్రీలు ఒక శిశువుతోసహా నిమిది మంది మరణించారు. మరో ముగ్గురు ఈదు ఒడ్డుకు చేరుకోగలిగారు.

రేపు ఎర్రకోట వద్ద పతాకావిష్కరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 13

స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఎర్రకోటలో పతాకావిష్కరణచేస్తారు. ఈ కార్యక్రమంపై ఆ రోజు ఉదయం 7 గంటల 5 నిముషాల నుండి ఆకాశవాణి ఆంగ్ల, హిందీ భాషలలో ప్రత్యక్ష వ్యాఖ్యానం ప్రసారం చేస్తుంది.

హిందీ వ్యాఖ్యానం ఢిల్లీ "ఎ" స్టేషను నుండి. ఆంగ్ల వ్యాఖ్యానం ఢిల్లీ "బి" స్టేషనునుండి వినవచ్చు. ఈ వ్యాఖ్యానానంతరం జాతినుద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని స్టేషన్లూ రిలే చేస్తాయి.

పతాకావిష్కరణోత్సవం పూర్తి రిహార్సల్సు నేటి ఉదయం ఇక్కడ జరిగాయి. ఈ ఏడాది ఈ ఉత్సవాలలో మూడు వేల మంది ఎన్.సి.సి. బాలురు, మరి 1500 మంది బాలికలు పాల్గొంటున్నారు.

ఎర్రకోటపై జాతీయపతాకాన్ని ప్రధాని ఇందిర ఆ రోజు ఉదయం 7 గంటల 30 నిముషాలకు ఆవిష్కరిస్తారు.

సైనిక బ్యాండు జాతీయ గీతాన్ని ఆలపిస్తుంది. 31 తుపాకులను గాలిలో పేలుస్తారు. అనంతరం ప్రధాని జాతినుద్దేశించి ప్రసంగిస్తారు.

ఇరాక్‌లో చమురు నిల్వలకై అన్వేషణ

న్యూఢిల్లీ ఆగస్టు 13

ఇరాక్‌లో క్రొత్తగా తేలుతున్న ప్రాంతంలో చమురు నిక్షేపాలకై చమురు-సహజ వాయువుల కమిషన్ అన్వేషణ ప్రారంభించినది తొలి పవిత్రప్రయత్నం రేపు ప్రారంభమౌతుంది.

గ్రామాలలో సేవచేయడానికై వైద్యపట్టభద్రులకు సౌకర్యాలు కల్పించాలని గవర్నర్ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13

ఉస్మానియా ఆస్పత్రికి నేడు ఎక్స్‌రే విభాగం, లైబ్రరీ ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. టంబులరెడ్డి ప్రసంగిస్తూ వైద్య పట్టభద్రులు గ్రామ ప్రాంతాలకు వెళ్ళడానికి ఇష్టపడడంలేదని సంతింపడం అనవసరమనీ, గ్రామ ప్రాంతాలలో వారి వైద్య వృత్తికి తగిన సౌకర్యాలు కల్పించి అప్పుడు కూడా వారు గ్రామ ప్రాంతాలకు వెళ్ళడానికి చెనవాడినట్లయితే వారి త్రిగ్రహలకు గురింపు లేకుండా చేయడం మంచిదనీ అన్నారు.

రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు ఈ సభలో ప్రసంగిస్తూ రాష్ట్రంలో 18 వందలమంది పట్టభద్రులు నిరుద్యోగులుగా ఉన్నారనీ, వారలా నిరుద్యోగులుగానే కాలసాగుతున్నారు గాని గ్రామ ప్రాంతాలకు వెళ్ళడానికి ఇష్టపడడంలేదనీ అన్నారు.

దీన్ని ఈ విషయంలో అధికారులతో చర్చలు జరిపానని, గ్రామ ప్రాంతాలకు డాక్టర్లను సంపడానికై వైద్య నిబంధనలలో మార్పులు చేయడం అవసరమని అ తర్కలో తేలిందనీ శ్రీ రాజమల్లు అన్నారు.

మంత్రి శ్రీ రాజమల్లు ప్రసంగానంతరం, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ శ్రీ పి.జగన్మోహనరెడ్డి ప్రసంగిస్తూ, గ్రామ ప్రాంతాలనుండి వచ్చిన వైద్య పట్టభద్రులైనవారు తిరిగి గ్రామాలకు వెళ్ళడానికి ఎందుకని చెమకాడుతున్నారో అర్థం కావడంలేదని అన్నారు.

గ్రామాలలో సేవ చేయడంవల్ల మన గ్రామాలను మనం అభివృద్ధి చేసుకున్నట్లే అవుతుందని, ఆ సేవలో కష్టించి పని చేసినవారు ఉన్నత స్థానాలకు రాగల్గుతారనీ శ్రీ జగన్మోహనరెడ్డి అన్నారు.

శ్రీ రాజమల్లు, శ్రీ జగన్మోహనరెడ్డి ప్రసంగించిన అనంతరం గవర్నర్ శ్రీ టంబులరెడ్డి ప్రసంగిస్తూ వైద్య పట్టభద్రులకు ముఖ్యంగా లేడీ డాక్టర్లకు గ్రామ ప్రాంతాలలో అవసర సౌకర్యాలు, రక్షణ లేవనీ, అన్నప్రతులు సక్రమంగా నెలకొల్పుకొనే అవకాశాలు కూడా లేవనీ అందుచేతనే వారు గ్రామ ప్రాంతాలకు వెళ్ళడానికి ఇష్టపడడం లేదని అన్నారు.

రాష్ట్ర ఆరోగ్యమంత్రి ప్రస్తుత అత్యవసర పరిస్థితి ఆధారంగా వైద్య వృత్తిలో ఉన్న ఇబ్బందులను తొలగించడానికి తగు ఏర్పాట్లు చేయాలనీ, పరిస్థితినిబట్టి బదలాయించడానికై తగు మందులు వాడి, తగు రీతిలో శస్త్ర చికిత్సచేసి ప్రమాదాలు వైద్యులు మారిగా ప్రయోజనాలు ఉద్భవపడేందుకు దోహదం చేయాలనీ అన్నారు. శ్రీ టంబులరెడ్డి తన ఆంగ్ల ప్రసంగంలో ఛలో కి గా వాడిన "మెడిసిన్" "సర్జరీ" "దెరపీ" అనే మాటలు శ్రోతలందరికీ నవ్వు తెప్పించాయి.

ప్లాట్‌ఫారం టిక్కెట్ వాడకంపై వివరణ

హైదరాబాద్, ఆగస్టు 13

ప్లాట్‌ఫారంటిక్కెట్టు కొనేవారు ప్లాట్‌ఫారం మీదనే ఉండాలిగాని రైలు పెట్టెలోనికి ప్రవేశించరాదని దక్షిణమధ్యరైల్వే సేవాక పత్రికా ప్రకటనలో తెలియ పరచింది. ప్రయాణీకుల సౌకర్యాలు బంధువులు రైలు పెట్టెలలో ప్రవేశించి తమకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారని ఈ కారణంగా రైలు ఆగిన ప్రతిచోటా తమ పెట్టెలలో త్రొక్కిడిగా ఉంటున్నదని రిజర్వుడు కంపార్టుమెంట్లలోని ప్రయాణీకులు పలువురు ఫిర్యాదు చేసినట్లు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

కాగా ప్లాట్‌ఫారం టిక్కెట్లు కొనిన తరువాత రెండుగంటల కాలము మాత్రమే చలామణీలో ఉంటాయని అ తరువాత అవి పనిచేయజోవనీ ఈ ప్రకటనలో స్పష్టపరిచారు.

అనువంశికమైన రక్తదోషం

కలకత్తా, ఆగస్టు 13

రక్తంలో మామూలుగా ఉండే హెమోగ్లోబిన్ రకాలకు బదులు అసాధారణమైన హెమోగ్లోబిన్ కణాలుగల వాట రక్తంలో మరో దోషమైన దెరెసేమియా ఉన్నవారిని వివాహమాడితే వారికి కలిగే సంతానానికి ఈ రెండు వ్యాధులు సంక్రమిస్తున్నాయని ఉస్మానందల వ్యాధుల పరిశోధనా కేంద్రం రుధిర విశ్లేషణ విభాగం శాస్త్రజ్ఞురాలు డాక్టర్ సుశీలా స్వరూప్ మిత్రా చెప్పారు.

అరుణాచలప్రదేశ్‌కు ప్రజాపాలనా వ్యవస్థ

రేపు మంత్రివర్గ ప్రమాణ స్వీకారం: తాత్కాలిక అసెంబ్లీ ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

అయిదుగురు సభ్యులు గల అరుణాచలప్రదేశ్ మంత్రివర్గం స్వాతంత్ర్య దినోత్సవంనాడు ప్రమాణ స్వీకారం చేస్తుంది. ప్రేమఖండూతుంగోన్ నాయకత్వాన గల యీ మంత్రివర్గ సభ్యుల పేర్లను నేడిక్కడ ప్రకటించారు. ముఖ్యమంత్రి తుంగోన్‌ను రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్ నియమించారు. మిగతా నలుగురు మంత్రులను రాష్ట్రపతి, ముఖ్యమంత్రి సూచనపై నియమించారు.

తాత్కాలిక అసెంబ్లీ ఏర్పాటు

ఇటానగర్, (అరుణాచల్) ఆగస్టు 13

కేంద్ర పాలిత ప్రాంతమైన అరుణాచల్‌ప్రదేశ్‌కు తాత్కాలిక అసెంబ్లీఆగస్టు 15వ తేదీన ఏర్పాటవుతుంది. యీశాస్త్ర సరిహద్దులలో 20% గిరిజనజాతుల నివాసంగా ఉన్న అరుణాచలప్రదేశ్ పాలనా వ్యవస్థ మార్పునకు చిహ్నంగా ఏర్పడుతున్న యీ అసెంబ్లీకి కొత్త లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ కె. ఎ. ఎ. రాజా ప్రారంభోత్సవం చేస్తారు.

కేంద్ర హోమ్‌శాఖ సహాయ మంత్రి శ్రీ ఓం మెహతాతో పాటు ఆ ప్రాంత నాయకులు పలువురు హాజరౌతారు.

మంత్రి కేశవులు రోజువారీకార్యక్రమం

హైదరాబాద్ ఆగస్టు 13

చేనేతశాఖమంత్రి శ్రీ కె. వి. కేశవులు రాష్ట్రరాజధానిలో తన రోజువారీ కార్యక్రమాన్ని ఈ క్రిందివిధంగా సవరించుకున్నారు.

ఉదయం 9 నుండి 10-30 గంటల వరకు తనదగ్గరికి వచ్చేవారికి ఇంటర్వ్యూలు ఇస్తారు. 10-30 నుండి మధ్యాహ్నం 1-30 గంటలవరకు ఆఫీస్ పని చూసుకుంటారు. మధ్యాహ్నం 3-30 నుండి సాయంత్రం 5 గంటలవరకు అధికారులతో సమావేశపడతారు. ముందుగా అనుమతిపొందినవారికి 5 నుండి 5-30 గంటలవరకు ఇంటర్వ్యూలు ఇస్తారు.

తనఇంటిపరిసరమాత్రం ఆయన ఎవరికీ ఇంటర్వ్యూలు ఇవ్వరు.

అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చెల్లదని సుప్రీమ్ కోర్టులో రిట్

అక్టోబరు 27వ తేదీకి విచారణ వాయిదా

న్యూఢిల్లీ ఆగస్టు 13

ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ సంస్థల ఉద్యోగులకు ప్రభుత్వంతో ఉత్పన్నమయ్యే వివాదాల విచారణకై అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను ఏర్పరచడానికి ఈ సంవత్సరం మే 19వ తేదీన రాష్ట్రపతి జారీ చేసిన ఆంధ్ర ప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఉత్తర్వు చెల్లనేరదని పెట్టుకున్న రిట్ దరఖాస్తు విచారణకు సుప్రీం కోర్టు నేడు స్వీకరించింది.

రాజ్యాంగం 32 నవరణ చట్టాన్ని అనుసరించి రాజ్యాంగపు 371-డి ప్రకరణలోని ఒకటిన్నుండి రెండవక్లాజును సవరించడం చెల్లదని సవరించబడిన ఈ క్లాజులను అనుసరించే రాష్ట్రపతి పై ఉత్తర్వులు జారీ చేశాడని ఈ రిట్ దరఖాస్తులో ఐ. జగదీశ్వరరావు మరో పలుగురు ఉద్యోగులు నివేదించుకున్నారు.

ఈ రిట్ దరఖాస్తును విచారించేవరకు రాష్ట్రపతి ఉత్తర్వులోని 14వ క్లాజును అనుసరించి పై ట్రిబ్యునల్‌కు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు తన విచారణలో కలు కేసులను బదిలీ చేయరాదని అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఏర్పాటు యథాతథంగా ఉంచాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

ప్రధానన్యాయమూర్తి ఎ. ఎన్. రే న్యాయమూర్తులు కె.కె. మాథ్యు, వై. వి. చంద్రచూడ్‌లతో కూడుకున్న డివిజన్ బెంచి దరఖాస్తు విచారణ పూర్తి అయ్యేవరకు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఈ సందర్భంగా మరే దరఖాస్తులను పరిశీలనకు తీసుకోరాదని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను అక్టోబర్ 27వ తేదీన విచారణకు తీసుకుంటారు.

పాడి పరిశ్రమాభివృద్ధికి డైరీకార్పొరేషన్ పథకం

లాలాపేట పాలపొడి ఫ్యాక్టరీలో త్వరలో ఉత్పత్తి ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13

పాడి పశువుల సంపదనాన్ని పెంచి పెంపొందిస్తూ పాడి పరిశ్రమ అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ కృషి చేస్తున్నది. వచ్చే నెల లాలాపేటలో నెలకొల్పిన పాలపొడి ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించుటం వల్ల పాల ఉత్పత్తి దారులు విక్రయించవలసిన పాలను అన్నింటిని కార్పొరేషన్ కొనుగోలు స్థితిలో ఉంచగలదని గ్రామీణ అభివృద్ధి పథకం సంక్షేమ శాఖ మంత్రి ఎమ్. వెంకట్రామారెడ్డి నేడు పత్రికా విలేకరులకు తెలిపారు.

వత్తిమాన సంవత్సరంలో 825 లక్షల లీటర్ల పాలను సేకరించడానికి డైరీ కార్పొరేషన్ సంకల్పించింది. 1974-75 సంవత్సరంలో ఈ కార్పొరేషన్ 684 లక్షల 26 వేల లీటర్ల పాలను సేకరించింది.

పాడి సమృద్ధిగా ఉండే అక్టోబర్-మార్చి కాలంలో రాష్ట్రంలోని అన్ని పనిరాలు పట్టణాల పాల అవసరాలను తీర్చగలుగుతుంటాక. 750 టన్నుల సమగ్ర పాలపొడి తయారు చేయగల సామర్థ్యం ఉంటుంది. ఇప్పటి వరకు 540 టన్నుల పెన్నులు. 1027 టన్నుల కొవ్వు తీసిన పాలపొడిని 200 టన్నుల నెయ్యిని కార్పొరేషన్ ఉత్పత్తి చేసింది. ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ కృషి చేస్తున్నది. వచ్చే నెల లాలాపేటలో నెలకొల్పిన పాలపొడి ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించుటం వల్ల పాల ఉత్పత్తి దారులు విక్రయించవలసిన పాలను అన్నింటిని కార్పొరేషన్ కొనుగోలు స్థితిలో ఉంచగలదని గ్రామీణ అభివృద్ధి పథకం సంక్షేమ శాఖ మంత్రి ఎమ్. వెంకట్రామారెడ్డి నేడు పత్రికా విలేకరులకు తెలిపారు.

పాలు తక్కువగా లభించే కాలంలో అనగా ఏప్రిల్ నుండి సెప్టెంబర్ వరకు అవసరమైన కొవ్వు తీసిన పాలపొడి నెయ్యి వెన్నలు చాలినంతగా కార్పొరేషన్ వద్ద ఉంచగలదు. 500 టన్నుల వెన్నను శీతలీకరణ నిల్వ చేసే ప్లాంటును విజయవాడలో ఏర్పాటుచేస్తామని మంత్రి తెలిపారు.

ఈ సంవత్సరం అదిలాబాద్ పట్టణంలో పాల శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారని దీనితో గ్రామీణ ప్రాంతాల నుండి పాలను సేకరించడానికి అన్ని జిల్లా కేంద్రాలలో శీతలీకరణ కేంద్రాలు ఉండగలవని మంత్రి వెంకట్రామారెడ్డి చెప్పారు.

రాష్ట్ర ప్రజానీకులు, అన్ని అంశాల సమగ్ర పరిశీలన నివారణ పరచుట దిశగా ఒక కార్యక్రమాల క్రింద లభించే పథకంలో సంగం జాగర్లమూడిలో ఒక లక్ష 50వేల లీటర్ల ఆనుబంధ డైరీని ఏర్పాటు చేస్తారని ఇప్పుడు 12 వేల లీటర్ల డైరీని కావలిలో 6 వేల లీటర్ల శీతలీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారని రెండు సంవత్సరాల కాలంలో ఈ పథకాలు పూర్తి అవుతాయని మంత్రి వివరించారు.

వర్షా, మెదక్‌లలోని పాల కేంద్రాలను 12 వేల లీటర్ల శక్తిగల శీతలీకరణ కేంద్రాలుగా మారుస్తారని జగిత్యాల, కరీంనగర్ పేట, తొర్రూరు కామారెడ్డిలలో చిన్న పాటి శీతలీకరణ కేంద్రాలను ఏర్పాటు చేస్తారని తాండూరు, నారాయణపేట్, జన్ వాడిలో పాల కేంద్రాలను ఏర్పరచారని మహబూబ్‌నగర్‌లోని పాల శీతలీకరణ కేంద్రాన్ని దైరీగా మార్చుతారని ఈ పథకాలన్నింటిని 1977 వరకు పూర్తి చేస్తారని మంత్రి వెంకట్రామారెడ్డి తెలిపారు.

ఇప్పటి తేదీ అవు పాలు 30 శాతం, (నాలుగు శాతం కొవ్వు) దేశవాళీ పశువులతో తయారు చేసిన పాలు 50 శాతం కలిపి "మిలిబోర్డ్" పాలను ఇంటి

(మిగతా 2వ పేజీలో)

అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణలు

హెమర్షెల్డ్ ఫౌండేషన్ నివేదికలో సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 13

వర్ధమాన దేశాలు ఆధారపడి అభివృద్ధిని సాధించగలిగేట్లుగా వాటిని పటిష్టం చేయడం, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆర్థిక వనరులను తిరిగి పంపిణీచేయడం అవసరాలుగా నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ రూపొందాలని డాగ్ హెమర్షెల్డ్ ఫౌండేషన్ వారి నివేదికలో సూచించారు.

"మరోరీతిలో అభివృద్ధి సాధన అనే శీర్షికతో 125 పేజీలుగల ఈ నివేదికను వచ్చే సెప్టెంబరు 1 నుండి 12 వరకు జరిగే అయిక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి వర్గం 7వ ప్రత్యేక సమావేశంలో నివేదిక చదవడానికై హెమర్షెల్డ్ ఫౌండేషన్ వారు రూపొందించారు.

సంపన్న దే

పంచాంగం

గురువారం–ఆగస్టు 14

వ్యక్తిశ్రీ ఆంధ్రమాస రాక్షస నామ సంవత్సర గ్రాక్షణ శుక్ల అష్టమి సాయంత్రం గం. 7-24 విశిల వరకు తదుపరి నవమి విశాఖ సాయంత్రం 6-30 విముషములు వరకు తర్వాత అనూరాధ వర్జ్యం రాత్రి గం. 10-51 విశిల నుండి గం. 12-28 విశిల వరకు.

దినమంతయూ సర్వ సాధారణముగా అశుభము.

ఉదయం క్రీడారంగ సంబంధ విషయములకూ ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్వీకృతులకూ శుభము కాదు.

మధ్యాహ్న సాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ గృహారంభములు కొనుగోలు చేయుటకూ పనిహరణ సవలకూ శుభము కాదు.

వ్యాపారరంగం:- వేరిది, బంగారము, స్టాకులు, షేర్లు కర్ర తగ్గును. నూనెలు, నూనెగింజలు, వస్త్ర, ఇనప నార యధాతథముగా నుండును.

ఆంధ్రభూమి

గురువారం, ఆగస్టు 14

భక్ష్యాలుగా కీటకాలు

జనాభా పెరుగుదల రేటుకన్న ఆహార పదార్థాల ఉత్పత్తి పెరుగుదల రేటు తక్కువగా ఉంటుందన్న విషయం అందరూ అంగీకరించిన సత్యం. ఆ కారణంచేత ఆహార సమస్య నానాటికీ తీవ్రతర మవుతుందేతప్ప మెరుగుపడదన్న విషయం కూడా అందరూ ఒప్పుకుంటారు. ఈ పరిస్థితులలో కొత్తరకం ఆహార పదార్థాలనుకనిపెట్టి వినియోగంలోకి తీసుకు రావలసిన బాధ్యత, కనీసం సూచనైనా చేయవలసిన బాధ్యత శాస్త్రజ్ఞులమీద ఉంటున్నది. ఆ బాధ్యతను శాస్త్రజ్ఞులు శక్తివంచన లేకుండా నిర్వహిస్తూనే ఉన్నారు. ఇటీవల ఒక జర్మన్ జంతు శాస్త్రజ్ఞుడు ఈ విషయాన్ని గురించి తమ అమూల్యమైన యోచనలు చేశారు. క్రిమి కీటకాలను పోషకాహార పదార్థాలుగా వాడుకలోకి తీసుకొని రావలసిన ఆవశ్యకతను ఆయన ఉద్ఘాటించారు:- సమస్యను ఆయన రెండు దృక్కోణాలతో పరిశీలించి రాబోయే అభ్యంతరాలకు సమాధానం చెప్పడానికి ప్రయత్నించారు. మొదటిది:- కీటకాలు ఆహార పదార్థాలుగా పనికివస్తాయా అన్నది-అందుకు సందేహం పడ్డన్నా రాయన:-కీటకాలలో మాంసకృత్తులు ఉండవేమో నన్న అనుమానం అక్కర లేదన్నారు:- మాంసకృత్తులు ఉంటాయి:- పిండి పదార్థాలూ ఉంటాయి:- క్రొవ్వు ఉంటుంది:- ఖనిజాలు, విటమిన్లు కూడా ఉంటాయన్నారు:- ఇవన్నీ ఉండటమే కాదు:- ఇవన్నీ ఉన్న పదార్థాలలో మరో దుర్గుణం ముంటుంది:- సులభంగా జీర్ణం కావు:- వీటిలో ఆదోషమూ లేదు:- ఇవి సులభ జీర్ణకారి:- ఈ దృష్ట్యా ఇవి అవశ్యం భక్షణీయాలన్నారు:- పోతే వీటిలోపాలు అసహ్యం వేస్తుందనడం అన్నదిరెండవ అంశం:- దానికి ఆయన సహేతుకమైనసమాధానమే ఇచ్చారు:- నత్తలు, పీతలను ఏదైనా ఒక ఆరోగ్యకరమైన భోజన పదార్థాలుగా స్వీకరిస్తున్నప్పుడు వీటిపై భిన్నభావం ఎందుకు అని ఆయన ప్రశ్న:- నిజమే పాశ్చాత్య దేశాలలో నైతే నేమి, నాటి పద్ధతులో మన దేశంలో నిత్యం తినే పదునెక్కలు పురుగులు, పీట మ

15న గొడ్డుమాంసం దుకాణాలు బంద్

హైదరాబాదు, ఆగస్టు 13

ఆగస్టు 15 స్వాతంత్ర్యదినోత్సవం రోజున జంటనగరాలలోగల గొడ్డు మాంసం కబేళాలుదుకాణాలు అన్నింటినీమూసివేస్తారని హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషను ఒక ప్రకటనలో తెలిపింది.

కాశ్మీర్‌ముఖ్యమంత్రి షేక్‌అబ్దుల్లా అస్వస్థత

శ్రీనగర్, ఆగస్టు 13

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ షేక్ మహమ్మద్ అబ్దుల్లా అస్వస్థులైనారు.

తీవ్రంగా జ్వరం రావటంవల్ల కొన్ని రోజులపాటు పూర్తి విశ్రాంతి తీసికోవాలని డాక్టర్లు ఆయనకు సలహా ఇచ్చారు.



పోస్టుబాక్సునెం: 1514, 7-2-200/1- మోండా మార్కెట్, సికిందరాబాద్-500003 ఆ.ప్ర. ఫోన్: 73889

భారత తంతి తపాలా శాఖ

(భారత ప్రభుత్వము)

డి డిస్ట్రిక్ట్ మేనేజర్ టెలిఫోన్స్, హైదరాబాదు.

క్రింద తెల్పిన విధంగా 4 జూనియర్ ఇంజనీర్లు కావలెను.

(షెడ్యూలు కులాలు 1, షెడ్యూలు జాతులు 1, [illegible] చేయబడినవి, అన్‌రిజర్వుడు-2)

జీతపు స్కేలు: రు. 425-15-500-ఇని-15-560-20-700.

వయస్సు: అభ్యర్థి 1975 జూలై 1వ తేదీనాటికి 19 మరియు 27 సంవత్సరాల మధ్య వయస్సుగల కల్గివుండాలి.

ఉన్నత విద్యార్హతలు: i షెడ్యూలు కులాలు/జాతుల విషయంలో 5 సంవత్సరాలు మరియు ii ఎక్స్‌సర్వీస్‌మెన్, తూర్పు పాకిస్తాన్ నుండి వలస వచ్చినవారు, బర్మా మరియు శ్రీలంక నుండి త్రిప్పి పంపబడినవారు, గోవా, దామన్ మరియు దయ్యూ నివాసులు, కెన్యా, ఉగాండా, రిపబ్లిక్ ఆఫ్ టాంగానియా నుండి వలస వచ్చినవారి పంటి కొన్ని ఇతర వర్గాల విషయంలో అమలులో గల నిబంధనల ప్రకారం సడలింపబడును, 1975 డిసెంబరు 31వ తేదీలో అంతమయ్యే గడువుతో ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు/డిప్లొమా హోల్డర్లకు ఉన్నత విద్యార్హతలు 1-7-75 నాటికి 32 సంవత్సరాలుండవచ్చు.

విద్యార్హతలు: అభ్యర్థి i గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి మెకానికల్, ఎలక్ట్రికల్, టెలికమ్యూనికేషన్, రేడియో ఇంజనీరింగ్ లేదా ఎలక్ట్రానిక్స్ లేదా రేడియో ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ డిగ్రీ లేదా సమానమైనదానిని కల్గివుండాలి. లేదా ii గుర్తింపబడిన ఇండియన్ యూనివర్సిటీ నుండి పేపర్స్ లేదా లెక్చర్లు లేదా రెండింటిలో (డి.ఎస్.సి.లో పేపర్స్ మరియు లెక్చర్లు రెండూ తీసుకొననిపక్షంలో) బిఎస్‌సి లేదా సమానమైన పరీక్షను ఉత్తీర్ణులై వుండాలి. మరియు ఈ మూడు సబ్జెక్టులలో నాకదానిని తీసుకొని వుండాలి. మరియు బిఎస్‌సిలో రెండింటిలో తీసుకొనని సబ్జెక్టులో ఇంటర్మీడియట్, హయ్యర్ సెకండరీ లేదా గుర్తింపబడిన భారత యూనివర్సిటీచే గుర్తింపబడిన సమానమైన పరీక్ష లేదా,

(బి) ప్రభుత్వ సర్వీసులో ఉద్యోగం నిమిత్తం కేంద్ర ప్రభుత్వంచే గుర్తింపబడిన సంస్థనుండి మెకానికల్, ఎలక్ట్రికల్, టెలికమ్యూనికేషన్, రేడియో ఇంజనీరింగ్ లేదా ఎలక్ట్రానిక్స్‌లో నాలుగు సంవత్సరాల డిప్లొమా కోర్సు (మెట్రిక్యులేషన్ లేదా గుర్తింపబడిన సమానమైన పరీక్ష తరువాత) లేదా మూడు సంవత్సరాల డిప్లొమా కోర్సు (మెట్రిక్యులేషన్ లేదా గుర్తింపబడిన సమానమైన పరీక్ష) లేదా రెండు సంవత్సరాల డిప్లొమా కోర్సు (హయ్యర్ సెకండరీ లేదా గుర్తింపబడిన పరీక్ష)ను ఉత్తీర్ణులై వుండాలి.

ఎన్నిక: రిక్రూట్‌మెంట్ నిబంధనలలో పేర్కొనబడిన విధంగా పొందిన మార్కుల ప్రకారం యోగ్యత ప్రమాణాన్ని బట్టి.

గమనిక: అభ్యర్థులు యూనివర్సిటీచే నిర్వహించబడిన పరీక్షలలో అన్ని పార్టులలో ఉదా:- పార్ట్ I, పార్ట్ II, పార్ట్ III వగైరా లేదా అన్ని సెమిస్టర్లలో పొందిన మార్కుల మొత్తం ధ్రువపర్చబడిన ట్రాన్‌స్క్రిప్టులను జత పర్చాలి. మరియు డైనమో డిగ్రీ/డిప్లొమాలో డివిజన్ లేదా మెరిట్‌కు నిర్ణయించిన కూడా తెలియజేయాలి.

శిక్షణ గడువు: 12 నెలలు, నెలకు రు. 135/-ల చొప్పున స్టైపండ్ చెల్లింపబడును.

సర్వీసు ఉద్దేశ్యం: మామూలుగా హైదరాబాదు టెలిఫోను డిస్ట్రిక్టులోనే కాని భారత దేశంలో ఎక్కడికైనా ట్రాన్స్‌ఫర్ చేయబడవచ్చును. అభ్యర్థులు అవసరమైనచో ఏ అండ్ టి (టెరిటోరియల్ ఆర్మీ) సింగ్నల్ యూనిట్లలో 1948 సంవత్సరపు టెరిటోరియల్ ఆర్మీ చట్టం మరియు సవరణ నిబంధనలలో పేర్కొన్న గడువుకు పని చేయవలసి వుంటుంది.

గమనిక: అభ్యర్థి హైదరాబాదు మరియు సికిందరాబాదులో గల ఏ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజీలోనైనా రిజిస్టరై వుండాలి.

దరఖాస్తు ఫారాలను డిస్ట్రిక్టు మేనేజర్ టెలిఫోన్స్, న్యూ టెలికమ్ బిల్డింగ్, నెఫాబాదు, హైదరాబాదు-4 నుండి పనిచేయు రోజులలో రు. 1.00 (ఒక రూపాయి మాత్రమే) (షెడ్యూలు కులాలు/జాతుల అభ్యర్థులైతే 0.25 పైసలు)ను ఏ పోస్టు కార్యాలయంలోనైనా ఎసిజి-67లో లెఖ్ఖం రసీదుగా చెల్లించాలి. మరియు పొందిన రసీదు దరఖాస్తు ఫారానికి పంపే వ్రాత అభ్యర్థనతో జతపర్చి పంపాలి.

పూరించిన దరఖాస్తు ఫారాలను డిస్ట్రిక్టు మేనేజర్ టెలిఫోన్స్, హైదరాబాదు-500003ను 6-9-75 తేదీలోగా అందజేయాలి.

PIN CODE FAST MAIL

కవరుపైన పెద్ద అక్షరాలలో "జూనియర్ ఇంజనీర్ల రిక్రూట్‌మెంట్‌కు దరఖాస్తు" అని పేర్కొనాలి.

(DAVP-711 (152) 75)

వైద్యకమిషన్ ఏర్పాటుకు గవర్నర్ సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 13

ఆసుపత్రుల పరిస్థితిపై ఆసుపత్రుల్లో డాక్టర్లు ఇతర సిబ్బంది ఉద్యోగ పరిస్థితిపై పర్యావలోకనం చేసి పరిస్థితిని మెరుగు పర్చడానికి సిఫార్సులు చేసేందుకు ఒక వైద్య కమిషన్‌ను నియమించాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎన్. ఓబుల్‌రెడ్డి సూచించారు.

డాక్టర్ల ప్రవర్తన, విశృంఖలంగా వ్యవహరించే రోగులే ప్రవర్తనను గురించిన ఫిర్యాదులేగాక పెక్కు ఆసుపత్రులలో కుండుటు లేదనే ఫిర్యాదులుకూడా సర్వసాధారణమై పోయాయి కాబట్టి ఇటువంటి పర్యావలోకన కమిషన్‌ను నియమించడం ఎంతయినా అవసరమని శ్రీ ఓబుల్‌రెడ్డి నేను ఇక్కడ ఉస్మానియా ఆసుపత్రిలో కొత్త ఎక్స్‌రే యంత్రాలకి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో అన్నారు.

నగరంలోనూ గ్రామాల్లోనూ ఆసుపత్రుల పరిస్థితి దారుణంగా ఉన్నాయని అంటూ ఇటీవల పర్యటనలో తాను స్వయంగా చూచిన పరిస్థితులను సందర్భాలను ఆయన పేర్కొన్నారు.

ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజమల్లు రెండు చిన్న ఎక్స్‌రే యంత్రాలకు ప్రారంభోత్సవంచేస్తూ రాష్ట్రంలో ఉన్న 196 తాలూకా ఆసుపత్రులలో 42 ఆసుపత్రుల్లో ఇప్పటికే ఎక్స్‌రే యంత్రాలు ఉన్నాయని మిగతా ఆసుపత్రుల్లో ముఖ్యమైనచోట్ల త్వరలో నెలకొల్పుతామని చెప్పారు.

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. రామచంద్రరావు తొలుత స్వాగతమిచ్చారు.

డాక్టర్గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల కోసం తమ ఆసుపత్రిలో నెలకొల్పిన గ్రంథాలయానికి ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ జగన్మోహనరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఆసుపత్రుల అభివృద్ధికి అవసరమైన నియమనిబంధనలకరణకై [illegible] పనులకోసం అన్వేషిస్తానని గవర్నర్ సూచించారు.

డాక్టర్లకు రోగులు మర్యాద చూపాలంటే రోగులపట్ల డాక్టర్లుకూడా మర్యాదగా వ్యవహరించాలని ఆయన అన్నారు.

చెరకుధరపై ఉత్పత్తిదారుల విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 13 (పిటిఐ)

1975-76 సంవత్సరానికి చెరకు కనీస ధరను క్వింటాలుకు 120 రూపాయలవద్ద నిర్ణయించవలసిందని, ఆంధ్రప్రదేశ్ చెరకు ఉత్పత్తిదారుల సంఘం కార్యనిర్వాహక సమితి ఇక్కడ ఒక సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

స్వేచ్ఛా మార్కెట్‌లో చక్కెర ధరలు పెచ్చినవి అదాయంలో మూడింట రెండు వంతుల భాగం చెరకు ఉత్పత్తిదారులకు దక్కేవిధంగా చెరకు కంట్రోలు ఉత్తర్వును సవరించవలసిందని కూడా సమితి కేంద్రప్రభుత్వాన్ని కోరింది.

ఇంతవరకూ తమ ఆదాయంలో 50శాతం మాత్రమే రైతులకు దక్కేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

రాష్ట్రంలో లెవీ చక్కెర ధర విషయంలోకూడా పునరాలోచన జరపాలని సమితి కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

ఈ సమావేశానికి కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ పుల్లెల పద్మనాభరావు అధ్యక్షతవహించారు.

టెలివిజన్ సెట్లకు భీమా సౌకర్యం

మద్రాసు, ఆగస్టు 13

ఇక ఇప్పుడు టెలివిజన్ సెట్లను కూడా భీమా చేస్తున్నారు.

మద్రాసులోని ఒక భీమా కంపెనీ ఇందుకుగాను ముందుకువచ్చినది. తుఫాను, మెరుపు, పిడుగుపాటు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల టెలివిజన్ సెట్లు ధ్వంసమైనా, లేక దొంగలెత్తుకు పోయినా వీటి యజమానులు నష్టపోకుండా తగిన భద్రతను ఈ భీమా కంపెనీ కల్పిస్తుంది.

హోమియో రిజిస్ట్రేషన్లు రద్దు చేయవద్దని విజ్ఞప్తి

హైదరాబాదు, ఆగస్టు 13

హోమియోపతి వైద్యవిధానాన్ని ప్రభుత్వం తగినవిధంగా ప్రోత్సహించక పోవడంవల్ల విజయవాడలో జరుగుతున్న మొట్టమొదటి రాష్ట్ర హోమియోపతి సదస్సీనందు డాక్టర్ పి. యస్. మూర్తి, డాక్టర్ యస్. నాగభూషణం, డాక్టర్ పి. టి. స్వామి ఒక ప్రకటనలో విచారం వ్యక్తపరచారు.

హోమియోపతి కళాశాలలలో తగినంత మంది డిప్లొమాహోల్డర్లు తయారయేవరకూ రిజిస్ట్రేషను రద్దుచేయరాదని, రిజిస్ట్రేషన్ల రద్దుకు తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవలసిందని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

లెక్కలు గంగపాలు చేసినా పన్ను తప్పని పరిస్థితి

భోపాల్, ఆగస్టు 13

రజనాడ్‌గాంజల్లో శివనాథ నదిలో బస్సు పంపేసిందా అక్కడిటు పుస్తకాలు పోట్టు కొనడానికి వాటిని పోలీసు అధికారులు స్వాధీనం చేసుకొని అదాయపుపన్ను అధికారులకు అప్పగించారని ఇక్కడికి చేరిన వార్తలవల్ల తెలిసింది.

సోరిడింతా గ్రామస్థులు ఈ పుస్తకాలు నదిలో కొట్టుకొనిరావడంచూసి వారాసంచిని తీసుకొని పోలీసు స్టేషనుకు వస్తుండగా ఒక వ్యాపారస్థుడు వారిని ఆపి ఆసంచి తరిగిఇస్తే తాను వారికి వెయిరూపాయలు ఇస్తానని ఆశచూపగా వారు ఇవ్వడానికి నిరాకరించి పోలీసు అధికారులకు వాటిని స్వాధీనం చేశారని తెలిసింది.

ఈ పుస్తకాలు పాక్‌గ్రామానికి చెందిన ఒక ప్రముఖ వ్యాపారస్థునివని అతను అదాయపుపన్ను ఎగవేసేందుకు వాటిని నాశనంచేసే ప్రయత్నంక్రింద నదిలోపారవేశారని తెలిసింది.

సిద్దిపేట యువజన కేంద్రం తనిఖీ

సిద్దిపేట, ఆగస్టు 13

రాష్ట్ర యువజన సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ కె. వెంటయ్య ఈ నెల 9వ తేదీన ఇక్కడి నెహ్రూ యువజన కేంద్రాన్ని సందర్శించారు.

ఈ కేంద్ర కార్యక్రమాలను యువజనులు తమ సంతృప్తిని తెలిపారు. యువజన సమస్యలపై ప్రత్యేకంగా బలహీన వర్గాల యువజనుల సమస్యలను గురించి ఈ కేంద్ర నిర్వహణను శ్రీకి. వాసుదేవరావుతోను రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ ఇక్బాల్ అహ్మద్‌తోనూ చర్చించారు.

సంస్కర్త గోరాకు ముఖ్యమంత్రి జోహార్లు

విజయవాడ, ఆగస్టు 13 (పి. టి. ఐ)

మన సంస్కర్త గోరా ఏ ఆశయాల సాధన కోసమయితే జీవితాంతం కృషి చేశారో ఆ ఆశయాల కోసం పని చేయడమొక్కటే ఆయనకు సరియైన నివాళి యని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న అన్నారు.

గోరా జాతీయవాద సిద్ధాంతాల కోసం తన సర్వస్వాన్ని అర్పించారనీ, సంఘాన్ని నిర్మించారనీ ఆయన రాజారావు మోహన్‌రాయ్ కందుకూరి వీరేశలింగం వంటి గొప్ప సంఘ సంస్కర్తల కోవకు చెందిన వారని శ్రీ వెంగళరావు నిన్న ఇక్కడి యువజన రాష్ట్ర కేంద్రంలో జరిగిన సంతాప సభలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ సంతాప సభను సర్వోదయ వాయిద్యం ప్రభాకరరావే అధ్యక్షత వహించారు. శ్రీ లక్ష్మణ్ మూడా ప్రసంగించారు.

14, 15 తేదీలలో కవి సమ్మేళనం

హైదరాబాద్, ఆగస్టు 13

గాంధీభవనం ప్రకాశం హాలులో ఈ నెల 14, 15 తేదీలలో రాత్రి 8-30 గంటలకు జరిగే "ఇందిరాగాంధి జనసామాన్యం ఆశాజ్యోతి" అనే ఉర్దూకవి సమ్మేళనాన్ని టెలివిజన్‌లో ప్రసారంచేయడానికి ఏర్పాట్లు జరిగాయి.

ఈ కవి సమ్మేళనాన్ని ఏర్పాటుచేసే ఇందిరా దర్శిని లైబ్రరీ సాంస్కృతిక కేంద్రం ఇందిరాగాంధి ఫోటోల ప్రదర్శనమూడా ఏర్పాటుచేస్తున్నది. రేడియో కవి సమ్మేళనాన్ని ప్రసారంచేస్తుంది. టెలివిజన్ డివిజన్‌వారు చిత్రాన్ని తీస్తారు. ఢిల్లీ, చండీగఢ్, శ్రీనగర్, కలకత్తా, బొంబాయి టెలివిజన్ కేంద్రాలు దీనిని ప్రసారం చేస్తాయి. కవి సమ్మేళనానికి నౌషాద్ అధ్యక్షతవహిస్తారు. బుజ్రాజుల్‌ఖాదీ, నజీర్‌వాహాత్, కన్హయ్‌మొహిందర్ సింగ్, బేకిసోహన్, మజార్ బారాబంకవి, జగన్నాథ్ ఆజాద్, దిల్‌లఖ్నవి, సరియా బాగర్, మాహాజోస్ జేగంయాల్, బర్వా రాజీ, వసీమ్ బారెల్వి, తారిఖ్ బదాయుని, నూరాల్దీన్ ఆజాద్, హనన్‌కమల్ మొదలగువారు ఈ సమ్మేళనంతో పాల్గొంటారు.

మహిళల ఉద్యోగాలకు అడ్డువస్తున్న నిబంధనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఉద్యోగ సంబంధంగా మహిళలకు కానున కీర్యా కల్పించే రక్షణలు వారి ఉపాధి అవకాశాలకు అడ్డు తగులుతున్నాయని, అవరోధాలుగా పరిణమిస్తున్నాయని ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఒక ప్రచురణలో తెలియజేశారు.

స్త్రీలకు పురుషులకు సమాన వేతనం ఇవ్వాలనే సూత్రాన్ని అమలు పరచడం వల్ల ఆయా పరిశ్రమల వారు శిశువుల విశ్రాంతి కేంద్రాలు ఉద్యోగినులకు ప్రసూతికాలపు సౌకర్యాలను కలుగ చేయడంపై అదనంగా ఖర్చు చేయవలసి వస్తుంది. అందు వల్ల మహిళల ఉద్యోగ అవకాశాలపై దీనిప్రభావం పడుతున్నది.

మహిళల పని గంటలపై గల నిర్బంధాలు రాత్రి షిఫ్టులలో మహిళలను నియమించడంపై గల నిషేధాలు, బరువులను మోయడంపై ఉండే పరిమితులు భారీ పరిశ్రమలలో మహిళలను తీసుకొనడానికి నానా సమస్యలైన అవరోధాలుగా పరిణమించాయని ఈ పత్రంలో వివరించారు.

గ్రేట్ చుట్టుతదనం అవసరమైన ఉద్యోగాలు, రేడియో, టెలివిజన్, ఎలక్ట్రానిక్స్ వంటి పరిశ్రమలలో ఆడవారి పని సామర్థ్యాన్ని గురించారు.

మహిళలను ఉద్యోగాలలోకి తీసుకొనకుండటానికి పరిశ్రమల యాజమానులు చూపే ఇతర కారణాలు మహిళలను ఉద్యోగాలలో పెట్టుకుంటే ప్రసూతి, పిల్లల పోషణకని ఎక్కువ కాలం సెలవు తీసుకుంటారని, అయితే పురుషులు కూడా వ్యాధి కాలపు సెలవులని ఇతర రకాల సెలవులని దీర్ఘ కాలం సెలవు తీసుకుంటారని కావున మహిళలే ఎక్కువ కాలం సెలవు తీసుకుంటారనే వాదన సరికాదని ఈ పత్రంలో పేర్కొన్నారు.

కొంత మంది మహిళలు ఉద్యోగాలలో చేరిన తర్వాత పెండ్లి చేసుకొనడం ఆ తర్వాత ఉద్యోగాలు మానివేయడం జరుగుతున్నది. కాని పెండ్లి చేసుకున్న తర్వాత ఉద్యోగాలను మానివేసే వారి సంఖ్య తగ్గుతున్నది.

కొంత మంది మహిళలు ఉద్యోగాలలో చేరిన తర్వాత తమ గృహాలు, పిల్లలు సాంఘిక జీవనం నుండి ఎక్కువ కాలం బయట ఉండవలసి వస్తున్నదని, మానసిక బాధలకు ఉద్యోగాలకు గురికావడం కద్దు.

మహిళలలో విద్యాభివృద్ధి వల్ల పరిమితంగా కల వారి ఉద్యోగావకాశాలపై ప్రభావం పడుతున్నదని, శిక్షణ విద్యావకాశాలు పెరిగాయని వానితో పాటు మహిళల ఉద్యోగావకాశాలు పెరుగలేదని ఈ పత్రం సూచిస్తున్నది.

తమ కుటుంబ ఆదాయం పెరుగడానికి మధ్య తరగతి కుటుంబాల మహిళలు ఉద్యోగాలు చేసే అవసరం వచ్చాక మహిళలు తమ జీవిత కాలాన్ని, వినియోగించుకోవడానికి సాంఘిక ప్రతిష్ఠ తెచ్చుకోవడానికి వివిధ ఉద్యోగాలలో చేరుతున్నారు.

ప్రత్యేక సంచికలకు అదనపు న్యూస్‌ప్రింటు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అనుబంధాలు ప్రచురించే పత్రికలకు రెండు మామూలు సందర్భం ప్రచురణను సరిపోయేంత పరిమాణానికి మించకుండా న్యూస్‌ప్రింట్‌ను అదనంగా మంజూరు చేయనున్నట్లు నేడొక అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

పత్రికలు గడచే సంవత్సరం కోటాకై దరఖాస్తు చేసుకొనేప్పుడు స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకాను బంధాలకై తాము వినియోగించిన న్యూస్‌ప్రింట్ మామూలు కోటాకు అదనంగా పొందడానికి దరఖాస్తు చేసుకొనవచ్చునని ఆ ప్రకటనలో తెలియజేశారు.

రైలు ప్రమాదంలో నలుగురి మృతి

నవాబ్, ఆగస్టు 13

ఆగ్నేయ రైల్వేలో ముర్రీ-బొకారో ఉక్కుఫ్యాక్టరీ నగరం సెక్షనులో రాధానగర్ వుండిగా స్టేషన్లమధ్య మొన్నరాత్రి 1-15 గంటలకు అసన్‌సోల్-హల్దియా ప్యాసింజర్ రైలును ఒకడీసెల్ ఇంజను ఢీకొనగా నలుగురు మరణించారు. 33 మంది గాయపడ్డారు.

మరణించినవారిలో ప్యాసింజర్ ఇంజనులోని మొదటి పైర్మనుకూడాఉన్నారు. మిగతా ముగురు మృతులెవరో సరిగా తెలియరాలేదు.

గాయపడినవారిలో 6 గురిని ఆస్పత్రిలో చేర్చారు. మిగతా 27 మందికి ప్రథమచికిత్సచేసి పంపివేశారు.

ఈసమాచారంఅందగానే కలకత్తానుండి చీఫ్ సూపరింటెండెంట్ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ వెంటనే బయలుదేరి ప్రమాదం జరిగినస్థలానికి వెళ్ళారు.

ఇప్పుడు ఆ క్యాప్‌స్టన్ మీకు రు.1/-కే



క్యాప్‌స్టన్‌కి మార్చండి అవి మంచిగా మేళవింపబడినవి

* గరిష్ఠ ధర 10కి: స్థానిక పన్నుల అనుసారం

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు

హైదరాబాదు

సి.యం.పి.:- 647/73 (సెకెండు అప్పీలు ఎస్.ఆర్.నెం. 82095/72)

(1) పోరం శ్రీశైలం, పరకాల, వరంగల్ జిల్లా.

(2) పోరం రాజమ్మ, తన్న గౌరయ్య, మల్లుపల్లి, సిద్దిపేట తాలూకా.

పైకేసులో అప్పీలు దాఖలు చేయుటకు అయిన ఆలస్యమును, అనుమతించవలసినదని, దాఖలు చేసిన పిటిషను, మీ నోటీసు నిమిత్తం 18-8-75కు వాయిదా యున్నది గనుక, మీకు ఆక్షేపణలున్న యెడల తెలుపుకోవలసినది.

జి. ధర్మారావు
పిటిషనర్ అడ్వకేట్

(R-5748)

మున్సిపల్ కౌన్సిలు కార్యాలయము, బోధన్,

నెం. టి.పి./11/74

తేది: 8-8-1975

వేలం ప్రకటన

విషయం:- వేలంలు- ఆంధ్ర ప్రదేశ్ మున్సిపల్ (స్థిరాస్తుల ఎక్సైజేషన్ మరియు ట్రాన్స్ఫర్) నిబంధనలు 1967, ప్రకారంబోధన్ దిల్‌ఖుష్‌టాకీస్ ఎదుట షాపింగ్ సెంటర్‌కు మున్సిపల్ భూమి వేలం- సంబంధించినది.

